# ర్యాగింగ్ దుష్ట సంస్కృతిని తిప్పి కొట్టండి!

కోటి కలలతో కళాశాలల్లో చేరే విద్యార్థులను 'ర్యాగింగ్' పేరుతో సీనియర్లు పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తూ అమాయక విద్యార్థుల వినాశనానికి కారణమవుతున్నారు. ర్యాగింగ్ దుష్ట సంస్కృతి కారణంగా యేటా ఎందరో విద్యార్థులు తమ చదువులకు స్వస్తి చెబుతుండగా మరెందరో అఘాయిత్యాలకు పాల్పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ర్యాగింగ్ దురాగతం నుంచి విద్యార్థిలోకాన్ని రక్షించడం కోసం విశాఖ సిటీ పోలీసు యంత్రాంగం క్రింది కఠిన చర్యలు తీసుకోదలచింది.

- ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురిచేస్తే ఏడాది వరకు జైలు శిక్ష.
- ఒకరి చావుకు లేదా ప్రాణాపాయ స్థితికి కారకులైతే జీవిత ఖైదు.
- అభ్యంతకర భాషలో దూషిస్తే రెండు నుంచి ఏడేళ్ళ పాటు కారాగారం.
- ర్యాగింగ్‌కు పాల్పడిన వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారు చేసిన తప్పిదం వివరించడం.
- ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై రౌడీ షీట్లు తెరవడం.
- ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థికి ప్రభుత్వ పరంగా అందజేస్తున్న రాయితీలు, ఉపకార వేతనం నిలిపివేయించడం.
- భవిష్యత్తులో పాస్‌పోర్టు / వీసా లేదా క్యారెక్టర్ సర్టిఫికెట్ల మంజూరు సమయంలో వ్యతిరేక రిపోర్టు ఇవ్వడం.
- స్త్రీ, పురుష వివక్షత లేకుండా ర్యాగింగ్‌కు దిగే విద్యార్థులందరిపై కఠిన చర్యలు చేపట్టడం.

ర్యాగింగ్‌కు పాల్పడే వారిపై పోలీసు నిఘా కొనసాగుతుంది. వీరిపై క్రిమినల్ కేసులు రిజిష్టరయిన పక్షంలో, భవిష్యత్తులో ఉద్యోగాలు దొరకవు. ఈనాటి ఆకతాయితనం రేపటి ప్రగతిని చీకటి మయం చేస్తుంది. గుర్తుంచుకోండి! ర్యాగింగ్ చేస్తూ నిర్ధిష్టంగా పట్టుబడితే విదేశీ ప్రయాణ అవకాశాలు, ఉద్యోగావకాశాలు కోల్పోతారు.

**పోలీస్ కమీషనర్**

విశాఖపట్నం సిటీ.